జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 2-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 117 పేజీలు: 8 వెల: రూ.7







జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 2-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 117 పేజీలు: 8 వెల : రూ.7



జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 2-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 117 పేజీలు: 8 వెల: రూ.7

# ఫ్లెక్సీ.. రగడ








* పాతపట్నం నియోజకవర్గంలో జనసేన ఫ్లెక్సీల చించివేత * ఎమ్మెల్యే అనుచరుల పనేనంటూ జనసైనికుల ఆగ్రహం * నిరసన వ్యక్తం చేసిన జనసేన నేతలు * పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు

8లో





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎట్టకేలకు కాలువ బాగు

జలుమూరు, సెప్టెంబరు 1 (వార్త):శ్రీముఖలింగంలో వ్యాపారస్తులు మురుగు కాలువను కప్పేయడంతో ఎక్కడికక్కడ నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. ఈ విషయమై సర్పంచ్ తమన్నగారి సతీష్ స్పందించారు. ఆదివారం ఆయన దగ్గర ఉండి ఆ కాలువలను తెరిపించి, కాలువను బాగు చేయించారు. మురుగునీరును తొలగింపజేశారు. దీంతో ఎప్పటినుంచో ఉన్న సమస్య పరిష్కారమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్‌ను అభినందించి ధన్యవాదాలు తెలిపారు.



# పాత పింఛన్‌ను అమలుచేయాలి

సోంపేట, సెప్టెంబరు 1(వార్త): సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ పేర్లతో ప్రభుత్వాలు ఉద్యోగులను వంచిస్తున్నాయని, ప్రత్యామ్నాయాలు లేని పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ సోంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు మాట్లాడుతూ సీపీఎస్ విధానం అమలుచేసి 20 ఏళ్లయిందన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ నిరసన చేస్తున్నామని తెలిపారు. ఈ నిరసనకు పెన్షనర్ సంఘం అధ్యక్షుడు టి.జోగారావు, సీపీఎస్ సంఘం ప్రతినిధులు బి.ఈశ్వరరావు, అప్పారావు, శ్రీనివాసరావు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. అనంతరం సోంపేట ఆర్ఐకి వినతిపత్రం అందించారు. సోంపేట మండల శాఖ అధ్యక్షుడు ఎ.ఢిల్లీరావు, సోంపేట, కంచిలి, మందస మండల శాఖల ప్రతినిధులు జి.తిరుపతిరావు, ఆర్.కామరాజు, కె.షణ్ముఖరావు, ఎస్.కిరణ్‌కుమార్, కె.సుందరరావు, డి.గోవిందరావు, కరుణాకర్, నయన్‌కుమార్ పండా, బి.చక్రధర్, డి.వైకుంఠరావు, మూడు మండలాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

పలాస, సెప్టెంబరు 1(వార్త): వినాయక చవితి పూజా మండపాలకు అనుమతులు తప్పనిసరిగా పొందాలని కాశీబుగ్గ సీఐ దాడి మోహనరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. వినాయక ఉత్సవాల నిర్వాహక కమిటీ సభ్యులు తమ ఆధార్, చిరునామాతో పాటు ఫోన్ నెంబర్లు తప్పనిసరి అందించాలని తెలిపారు. పూజ ఎన్ని రోజులు ఏర్పాటు చేయనున్నారో క్లుప్తంగా వివరాలు అందించాలని సూచించారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం ఎత్తు, విగ్రహం తయారీకి వాడే పదార్థాలు, నిమజ్జన ప్రదేశం, తీసుకెళ్లే మార్గం పేర్కొనాలని సూచించారు. నిమజ్జనం మార్గమధ్యంలో కరెంట్ వైర్లు, చెట్లు అడ్డం లేకుండా కమిటీ చూసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు ఉపయోగించే వాహనం డాక్యుమెంట్స్, డ్రైవర్ లైసెన్స్ ఫొటోస్టాట్ కాపీ అందించాలన్నారు. ముఖ్యంగా డ్రైవర్ బండి నడిపేటప్పుడు మద్యం తాగి ఉండకూడదని, డీజేలో సౌండ్ పరిమితికి మించి ఉండరాదని హెచ్చరించారు. పూజా మండపం వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హుండీ, విలువైన వస్తువులు, రాత్రి పూట మండపంలో ఉంచరాదన్నారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కి అంతరాయం కలుగకుండా కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. విగ్రహ నిమజ్జనం రాత్రి 11 గంటలలోపు ముగించాలని, రాజకీయ పార్టీల వ్యక్తులను రెచ్చగొట్టేలా ప్రవర్తించకూడదని, మండపాలకు పార్టీ రంగులు వేయకూడదని హెచ్చరించారు. మండపానికి కావాల్సిన అనుమతులు సంబంధిత శాఖల నుంచి తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా పూజా మండపాలు ఏర్పాటు చేస్తే, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ఘనంగా ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవం

సోంపేట, సెప్టెంబరు1(వార్త): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ఫార్మేషన్ డే సెలబ్రేషన్స్ సోంపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజియన్ కార్యదర్శి కేసీహెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో సోంపేటలో ఎస్బీఐ స్టాఫ్ పిల్లల్లో సృజనాత్మకతను పెంచేలా ముప్పన ఈశ్వరరావు మాస్టర్ బృందం అధ్యక్షతన పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ ప్రతిభా పోటీల్లో ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథులుగా కనకరాజు, సుష్మ, మనోజ్‌కుమార్, ప్రత్యేక ఆహ్వానితులుగా రిటైర్డ్ స్టాఫ్ షణ్ముఖ పాణిగ్రాహి, సూర్యారావు, మహిమారావు తదితరులు విచ్చేశారు. కార్యక్రమాల్లో సోంపేటయూనియన్ కార్యదర్శి పి.ధనుంజయ, డి.జోగారావు, ఇచ్ఛాపురం, పలాస క్లస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.



# మందస జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థుల ఔదార్యం

### పాఠశాల బాగుకు రూ.2.05లక్షలు అందజేత

మందస, సెప్టెంబరు 1 (వార్త): మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ముందు భాగం శిథిలావస్థకు చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలను బాగు చేయడానికి నడుంబిగించారు. మందస హైస్కూలు ఓల్డ్ బిల్డింగ్ రిస్టోరేషన్ పేరిట వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి, విరాళాలను సేకరిస్తున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు తమదైన శైలిలో సాయం అందజేసి, ఉదారతను చాటుకుంటున్నారు. 1990-91లో ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాల ఐకానిక్ భవనం పునఃనిర్మాణానికి రెండు లక్షల ఐదు వేల రూపాయలను ఆదివారం అందజేశారు. తమ పాఠశాల బాగుకు ఆర్థికసాయం అందజేయడంలో ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు చెప్పారు. కార్యక్రమంలో కంచరాన మోహన్‌బాబు, సురేష్‌కుమార్, హేమలత, పుణ్యవతి, సురేష్, చందు, పోలాకి జనార్దన, తెలుకల గణేశ్, సిగిలిపల్లి విజయలక్ష్మి, కంచి బెహరా తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ భద్రత కల్పించాలి





పాతపట్నం, సెప్టెంబరు1(వార్త): తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం పాతపట్నం సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బంది నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా మద్యం దుకాణాల్లో పనిచేస్తూ ఉపాధి పొందుతున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త మద్యం విధానంలో తాము ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విధానంతో తమకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తమను కొనసాగించాలని వారు కోరారు.

## మాకివలస పాఠశాల ప్రహరీ కూల్చేశారు



నరసన్నపేట, సెప్టెంబరు 1(వార్త): మాకివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీని కూల్చివేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కదిలి మల్లేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన చల్ల తాతారావు.. తన ఇంటి నిర్మాణానికి సంబంధించి చేపడుతున్న నిర్మాణాల్లో భాగంగా ఈ గోడను కూల్చేశారని ఆయన ఆరోపించారు.

## మూలకు చేరిన కూరగాయల సముదాయం



(నరసన్నపేట)

నరసన్నపేట మార్కెట్‌లోని శ్రీవిశ్వేశ్వర కూరగాయల సముదాయాన్ని పూర్తిగా గాలికి వదిలేశారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన ఈ సముదాయాన్ని 2003లో అప్పటి ఎంపీ కింజరాపు ఎర్రంనాయుడు అట్టహాసంగా ప్రారంభించారు. అయితే వ్యాపారులకు స్థలాలు కేటాయించినప్పటికీ వాటిని వారికి అందుబాటులోకి తీసుకురాలేదు. దీంతో మూలనపడిపోయింది. ప్రస్తుతం ఈ సముదాయం మురికి కూపంగా దర్శనమిస్తోంది. అధికారులు, పాలకులు స్పందించి, దుకాణాలను అందుబాటులోకి తీసుకువచ్చి, సముదాయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

## రహదారులపైనే వర్షపు నీరు

(నరసన్నపేట)

ఏ చిన్న వర్షం పడినా నరసన్నపేటలో ప్రధాన రహదారిపై నుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. రోడ్లే డ్రైనేజీలాగా మారాయని స్థానికులు వాపోతున్నారు. వ్యాపారులు తమ అవసరాలకు అనుగుణంగా రోడ్డు మార్జిన్లు ఆక్రమించి డ్రైనేజీలపై నిర్మాణాలు చేపట్టడమే దీనికి కారణమని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ, పంచాయతీ అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పాముకాటుకు వైద్యం తప్పనిసరి



నరసన్నపేట, సెప్టెంబరు 1(వార్త): ఎవరైనా పాము కాటుకు గురైతే తక్షణమే వైద్య సహాయం అందించాలని నరసన్నపేట సీహెచ్‌సీ జనరల్ మెడిసిన్ వైద్యాధికారి పి.జగదీష్ సూచించారు. ఆదివారం ఆయన స్థానిక సీహెచ్‌సీలో విలేఖరులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో పాముకాటుకు గురై ఎక్కువగా ఈ కేంద్రానికి బాధితులు వస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో పాము కరిచిన తక్షణమే అందుబాటులో ఉన్న వైద్య కేంద్రాలకు తరలించాలని సూచించారు. మంత్రగాళ్లు వద్దకు వెళ్లడం, కరిచిన ప్రదేశంలో కట్లు కట్టడం చేయవద్దన్నారు.

# తుఫాన్‌పై అప్రమత్తం

- పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు
- తీర ప్రాంతాల్లో పర్యటించిన ప్రత్యేకాధికారి నగేశ్
- మందసలో కంట్రోల్ రూం ఏర్పాటు

మందస, సెప్టెంబరు 1 (వార్త): తుఫాన్‌కు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. హౌసింగ్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి.నగేశ్‌ను మందస మండలానికి ప్రత్యేకాధికారిగా నియమించారు. ఉద్దానంలోని సముద్ర తీర ప్రాంతాలైన దున్నవూరు, భేతాళపురం, రాంపురంల్లో ప్రత్యేక కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే మందస తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతీ పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ప్రత్యేకాధికారి నగేశ్, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావులతో కూడిన బృందం మండలంలో పర్యటిస్తూ.. ఆయా ప్రాంతాల్లో పర్యవేక్షణ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా కేంద్రానికి అందజేస్తున్నారు. జ్వరాల సీజన్ కావడంతో కాలువల శుభ్రపరిచి, ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. మందస, హరిపురం, దున్నవూరు. రాంపురం, బేతాళపురం తదితర ప్రాంతాల్లో ఆదివారం అధికారులు పర్యటించి, ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. తుఫాన్‌కు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాలకు కుంటికోటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినగా, ఏఈ ఎల్.యోగి అధ్వర్యంలో కొత్తది ఏర్పాటు చేసి, ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చేశారు. బ్లీచింగ్, సున్నం సిద్ధంగా ఉంచినట్టు ఎంపీడీవో తిరుమలరావు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, ఈఓపీఆర్డీ అరసాడ రఘుపతిరావు, ఎంఆర్ఐ ఎస్.చిన్నారావు. పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, ఏపీవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బేతాళపురంలో అలల ఉధృతిని పరిశీలిస్తున్న అధికార బృందం

పోలాకి, సెప్టెంబరు 1(వార్త): తుఫాన్ నేపథ్యంలో పోలాకి మండలం గుప్పిడిపేట, రాజారాంపురం, రాజపురం తదితర మత్స్యకార గ్రామాల వాసులను అధికారులు అప్రమత్తం చేశారు. మూడు రోజులుగా వర్షాలు భారీగా కురుస్తుండడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు అవగాహన కల్పించారు. ఆదివారం ఉదయం తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎస్ఐ జి.రంజిత్ మత్స్యకార గ్రామాల్లో పర్యటించారు. ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, శిథిల భవనాల్లో నివాసం ఉండవద్దని సూచించారు.




## గురుకుల భవనాలకు బీటలు



(నరసన్నపేట)

నరసన్నపేట మండలం తామరాపల్లి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఐదేళ్ల కిందట నిర్మించిన భవనాల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా తరగతి గదులకు వెళ్లే దారిలో వేసిన పలకలు ఊడిపోయి కనిపిస్తున్నాయి. దీంతో విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిషయమై వారు మాట్లాడుతూ ఈ పలకల మధ్య నుంచి తేళ్లు, జెర్రీలు బయటకు వస్తున్నాయని, ఎప్పుడూ ఏ ప్రమాదం వస్తుందోనని భయం వేస్తోందని వారు వాపోయారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు.

## కొట్లాట.. నలుగురిపై కేసు నమోదు

సంతబొమ్మాళి, సెప్టెంబరు 1(వార్త): పెద్దకేశినాయుడుపేటలో ధర్మారావు, భాస్కరరావు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ.. కొట్లాటకు దారి తీసింది. దీనిపై వారు నౌపడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ధర్మారావు, కిరణ్, భాస్కరరావు, గున్నయ్యపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిశోర్‌వర్మ తెలిపారు.

## వైఎస్ వర్ధంతిని జయప్రదం చేయండి

పలాస, సెప్టెంబరు 1(వార్త): మహానేత, స్వర్గీయ డావైఎస్ రాజశేఖరరెడ్డి15వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు కాశీబుగ్గ వైఎస్సార్ స్క్వేర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తామని వైసీపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హాజరు కానున్నారని పేర్కొన్నారు. అనంతరం మందస మండలం రట్టి, బేతాళపురం, ఉమగిరి, బుడార్సింగి, వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి గ్రామంలో ఆయా మండలాల నాయకుల ఆధ్వర్యంలో నివాళులర్పిస్తారన్నారు. నేతలు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## గుర్రపు డెక్క తొలగించరూ..!

(నరసన్నపేట)

నరసన్నపేట మండలంలోని పోలాకి ఓపెన్ హెడ్ చానల్, నడగాం వంశధార ఛానల్‌లో గుర్రపుడెక్క అధికంగా పేరుకుపోయింది. దీంతో చోడవరం నుంచి బడ్డవానిపేట వరకు రైతులకు కష్టాలు తప్పడం లేదు. నీటి సరఫరా పూర్తి స్థాయిలో జరగడం లేదు. వంశధార ఛానల్లో కూడా ఇదే పరిస్థితి. వంశధార ఇంజినీర్లు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# తెలుగు భాషను బతికించాలి

వజ్రపుకొత్తూరు, సెప్టెంబరు 1 (వార్త): తెలుగు భాషను, సంస్కృతిని రక్షించుకోవాలని, దీనిని ప్రతి తెలుగు వాడు ఆచరించాలని ఉద్దానం సాహితీ సాంస్కృతిక సమైక్య అధ్యక్షుడు లండ రుద్రమూర్తి అన్నారు. ఆదివారం వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు గ్రామంలో ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆ సంస్థ నాలుగో వార్షికోత్సవం, తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి కవితలు, పాటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కవులు తమ కవితలను చదివి వినిపించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన గాయకులు తమ పాటలతో ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. కవితల పోటీలకు న్యాయనిర్ణేతగా రచయిత, సీనియర్ జర్నలిస్టు నిశితాసి వ్యవహరించారు. పాటల పోటీలు జానపద కళాకారుడు, రచయిత కుత్తుం వినోద్ ఆధ్వర్యంలో జరిగాయి. వ్యాఖ్యాతగా ప్రముఖ కవి బమ్మిడి సుబ్బారావు వ్యవహరించారు. ఈ సందర్భంగా సినీ నటుడు డాక్టర్ కుమార్‌నాయక్‌కు 'ఉద్దానం బంధు' బిరుదును ప్రదానం చేసి, సన్మానించారు. ప్రముఖ కళాకారిణులు సుదీష్ణ, కీర్తన చేసిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులనుచేశాయి. ఆ సంస్థ కార్యదర్శి శివజ్యోతి వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ, ప్రస్తుత సర్పంచ్ వడ్డే సరితీ కరుణాకర్‌రావు, కొయిరి షణ్ముఖరావు, కొయిరి భాగ్యవతి, ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, కొండప్ప వెంకట్రావు, బందరు కాళిదాస్, రామచంద్రుడు, వడ్డే ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి సీదిరిని కలిసిన వైకాపా నాయకులు



మందస,సెప్టెంబరు 1(వార్త): మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును మందస మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం కలిశారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావురెడ్డి, వీరగున్నమ్మపురం, సిద్ధిగాం సర్పంచులు కర్రి గోపాలకృష్ణ, గున్న రమణ, గుంపు జగదీష్ ఆయనతో మండలానికి సంబంధించిన విషయాలపై చర్చించారు. తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలపై తీసుకోవాల్సిన ప్రణాళికలను నిర్ణయించారు. కాగా, ఎంపీపీ డొక్కరి దానయ్య పుట్టినరోజు కావడంతో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుభాకాంక్షలు తెలిపారు. బహడపల్లిలోని దానయ్య స్వగృహానికి వెళ్లిన జడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైకాపాకు చెందిన సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## పొదలు..ప్రజలకు తిప్పలు

- పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు

(సంతబొమ్మాళి)

సంతబొమ్మాళి మండల పరిధిలోని డీపీఎన్ రోడ్‌లో హనుమంతు నాయుడుపేట నుంచి డీజీ పురం రైల్వే గేట్ వరకు రోడ్డుకిరువైపులా ప్రమాదకరంగా ముళ్లపొదలు అల్లుకుపోయాయి. దీంతో ప్రయాణికులు తరచూ ముళ్ల పొదలు గుచ్చుకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. జంగిల్‌క్లియరెన్స్ చేసినట్టు అధికారులు రికార్డుల్లో నిధుల ఖర్చు చూపించడం వాస్తవ విరుద్ధమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షాలు కురిసినా ఈ పొదలు రోడ్డుపైన వాలిపోతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



## శిథిలావస్థలో మంచినీటి పథకం ట్యాంకు

(సారవకోట)

సారవకోట మండలం చీడిపూడి గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. ఆవలింగి, బుడితి, చీడిపూడి గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేసేందుకు ఈ పథకం ఏర్పాటు చేశారు. అయితే ఈ పథకంతో పాటు ట్యాంకుకు ఏర్పాటు చేసిన మెట్లు కూడా ప్రస్తుతం శిథిలమయ్యాయి. దీంతో క్లోరి నేషన్‌కు వీలు లేకుండా పోతుందని పంచాయతీ సిబ్బంది, ఆయా గ్రామల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని బాగు చేయించాలని వారు కోరుతున్నారు.



# మత్స్యకారులూ.. వేటకు వెళ్లొద్దు!

**- జిల్లా మత్స్య శాఖ డీడీ శ్రీనివాసరావు**



సంతబొమ్మాళి, సెప్టెంబరు 1 (వార్త): తుఫాన్ నేపథ్యంలో వేటకు వెళ్లొద్దని జిల్లా మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, సంతబొమ్మాళి ఎంపీడీవో ప్రేమలీల మత్స్యకారులకు సూచించారు. ఆదివారం వారు భావన పాడు ఫిషింగ్ హార్బర్ తీరాన్ని సందర్శించారు. వర్షాలకు జరిగిన నష్టంపై స్థానిక మత్స్యకారులకు అడిగి తెలుసుకున్నారు. ఫైబర్ బోట్లు, ఫైబర్‌తెప్పలు, ఇతర ఏ పరికరాలకు తుఫాన్ ప్రభావంతో నష్టం జరిగినట్లయితే ఆ వివరాలను తెలియజేయాలని, స్థానిక సొసైటీ అధ్యక్షుడు గొరకల ఆదినారాయణతో పాటు స్థానిక మత్స్యకారులకు సూచించారు. ఇప్పటికి ఏ నష్టము జరగలేదని వారు డీడీకి తెలిపారు. భావనపాడు మత్స్యకారులకు డీజిల్ కార్డులు మంజూరు కాలేదని, వాటిని మంజూరు చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయనను వారు కోరారు. దీనిపై శ్రీనివాసరావు స్పందిస్తూ సముద్రంలో చేపల వేట కొనసాగిస్తున్న ఫైబర్ బోట్ల ఓనర్లకు డీజిల్ కార్డులు మంజూరయ్యేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సముద్రంలోకి మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి ఉమాపతి, పంచాయతీ కార్యదర్శి రాజు, సచివాలయ మత్స్య శాఖ వెల్ఫేర్ అసిస్టెంట్ దామోదర్‌రావు, డిజిటల్ అసిస్టెంట్ సోమేశ్వరరావు, సాగర్ మిత్ర శ్రీకాంత్‌రెడ్డి, మత్స్యకారులు సైన శ్యాంసుందరావు, కూర్మ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు



పాతపట్నం, సెప్టెంబరు1(వార్త): వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్‌విండ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని పాతపట్నం ఎస్ఐ బి.లావణ్య తెలిపారు. నిర్వాహకులు 7995095800 మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే చాలన్నారు. నిరభ్యంతర పత్రం కోసం అనుసరించాల్సిన ప్రక్రియపై ఆ ఫోన్‌కు సమాచారం వస్తుందని ఆమె తెలిపారు. అనంతరం https://ganeshutsav.net అనే వెబ్‌సైట్ నందు గణేష్ మండప కమిటీ సభ్యుల వివరాలు, మండప ప్రదేశం, ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్ర హం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు, నిమజ్జనం ఎక్కడ చేస్తారు, రూట్ వివరాలు అందులో నమోదు చేయాలని అని ఆమె సూచించారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఉపాధ్యాయ సంఘ నేతలు



నరసన్నపేట, సెప్టెంబరు 1(వార్త): నరసన్నపేట మండల ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను ఆయనకు వివరించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్, పీఆర్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అల్పం ..ఆక్రమణలు అధికం

**కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

**ఆక్రమిత స్థల పరిశీలన**



పాతపట్నం, సెప్టెంబరు 1(వార్త): పాతపట్నంలో యథేచ్ఛగా భూ ఆక్రమణలు జరుగుతున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించారు. పాతపట్నం మహేంద్ర డిగ్రీ కళాశాల సమీపంలోని ప్రహరాజపాలెం రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్-7లో సుమారు రెండెకరాల ప్రభుత్వ భూమిని భూబకాసురులు ఆక్రమించుకున్నారన్న విషయం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి తెలిసిన వెంటనే ఆమె స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులతో కలసి ఆదివారం ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో తమకు ఏమైనా న్యాయం జరుగుతుందని, సూపర్ సిక్స్ హామీలను నమ్మి రాష్ట్ర ప్రజలు వారికి అధికారం కట్టబెడితే, ప్రజల నమ్మకాన్ని పూర్తిగా వమ్ము చేస్తూ సంక్షేమ పథకాల అమలులో సంపూర్ణంగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేలా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిలోని టేకు చెట్లను కూడా నరికి వేసి ఆ సంపదను భూఆక్రమణదారులు దోచుకున్నారన్నారు. ఈ ఆక్రమిత భూమి ప్రదేశం నుంచి భూ ఆక్రమణదారులు యథేచ్ఛగా గ్రావెల్ త్రవ్వకాలు జరుపుతున్నారని, తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆమె సూచించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని సంబంధిత అధికారులు స్వాధీనపరచుకుని, భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పవన్‌కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు



సారవకోట, సెప్టెంబరు 1(వార్త): డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సారవకోట మండలం అవలంగి గ్రామంలోని నీలమణి దేవి అమ్మ వారి ఆలయంలో ఆ పార్టీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బలగ ప్రవీణ్‌కుమార్ పాల్గొని, గుడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. బోర సురేష్, పైడిశెట్టి శ్రీహర్ష, వి.రామ్‌శేఖర్, జి.రామచంద్ర జన సైనికులు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాల్లా జనరేటర్లు

**నరసన్నపేట సీహెచ్‌సీలో పరిస్థితి ఇదీ**

**సిబ్బందికీ, రోగులకు తప్పని ఇబ్బందులు**

(నరసన్నపేట)

నరసన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న జనరేటర్లు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయి. స్థానిక ఆసుపత్రిలో కొన్నేళ్ల కిందట వీటిని ప్రారంభించారు. ఇటీవల ఇవి మూలకు చేరడంతో స్థానిక వైద్య సిబ్బందితో పాటు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు విద్యుత్ కోతలు కొనసాగుతుండడంతో మరింత ఇబ్బందులకు గురవుతున్నామని వారు తెలిపారు. అధికారులు స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని వారు విన్నవిస్తున్నారు.



## ఓపీఎస్ విధానాన్ని కొనసాగించాలి

పోలాకి, సెప్టెంబరు 1(వార్త): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని ఏ.పీ.సీ.పీ.ఎస్.ఈ.ఏ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం వారు పోలాకి మండలం మబగాం గ్రామంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు.



## ధరణీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

ఆమదాలవలస సెప్టెంబరు1(వార్త) శ్రీకాకుళం నగరానికి చెందిన ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో ఆదివారం కొత్తవలసలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు దానేటి ధరణిష్‌బాబు, గరుగుబెల్లి యమునారాణిలతో కూడిన వైద్య బృందం గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు జరిపారు. మందులు పంపిణీ చేశారు. గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మెట్ట ఆనందరావు, ఉప సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ అభ్యర్థి సన్యాసినాయుడు, మన్మథరావు, శేఖర్, రమణరావు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వర్షాలతో అప్రమత్తం: కలెక్టర్

**శ్రీకాకుళం, సెప్టెంబరు 1 (వార్త):** వాయుగుండం కారణంగా జిల్లాలో భారీ వర్షాలు వలన, ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, ఆర్‌డిఓలతో ఆదివారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావాన్ని తెలుసుకున్నారు. నదులు, చెరువుల్లోని నీటి మట్టంపై ఆరా తీశారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలను సమీక్షించారు.





## ఎత్తిపోతల పథకానికి..

# పూర్వ వైభవం

*** ఎత్తిపోతల పథకాలకు త్వరలోనే ఎన్నికలు**
*** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు *చిన్నసాన ఎత్తిపోతల పథకం పున:ప్రారంభం**

**టెక్కలి/కోటబొమ్మాళి, సెప్టెంబరు1(వార్త):** ఎత్తిపోతల పథకానికి పూర్వ వైభవం తెనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలం చిన్నసాన ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం నాడు పున :ప్రారంభించారు. 2200 ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకాన్ని 2018 వ సంవత్సరంలో 25 కోట్లతో ప్రారంభించారు. అనంతరం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనితో ఈ పథకంలో ఉన్న మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత జిల్లాలో సుమారు 80 లక్షల రూపాయలు ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేశారు. చిన్న సాన ఎత్తిపోతల పథకాన్ని ప్రస్తుతం వినియోగం తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత వైసిపి హయాంలో నిర్లక్ష్యం చేసిన పథకాలకు పునబీ ప్రారంభించుకోవాల్సిన దుస్థితి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పునః ప్రారంభాల ట్రెండ్ నడుస్తుందని తెలిపారు. మరికొద్ది రోజుల్లో ఎత్తిపోతల పథకాలకు సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే ఎత్తిపోతల పథకాలను ప్రైవేటీకరణ చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఎత్తిపోతల పథకం మూలన పడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ఎత్తిపోతల పథకాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ప్రైవేటీకరణ చేసి ఎత్తిపోతల పథకాల ద్వారా పూర్తిస్థాయిలో రైతులకు నీరు అందిస్తామన్నారు. కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి ఎత్తిపోత పథకాలు నిర్మిస్తే వాటిని నిరుపయోగం చేశారని, 2200 ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకాన్ని 2018 వ సంవత్సరంలో 25 కోట్లతో ప్రారంభించారు. అనంతరం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనితో ఈ పథకంలో ఉన్న మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత జిల్లాలో సుమారు 80 లక్షల రూపాయలు ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేశారు. చిన్న సాన ఎత్తిపోతల పథకాన్ని ప్రస్తుతం వినియోగం తెచ్చారు. ఈ ప్రభుత్వం రైతులు ప్రభుత్వం అని రైతులుకు ఇబ్బందులు కలిగిస్తే క్షణం కూడా ఉపేక్షించమన్నారు. ఇకనుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రవేటీకరణ చేసి రైతులకు మంచిజరగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ తో పాటు మండల నాయకులు, తెలుగుయువత, ఐటిడిపి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## విద్యాఫౌండేషన్‌కు జాతీయ పురస్కారం

**హిరమండలం, సెప్టెంబరు 1 (వార్త):** భారతీయ వ్యవసాయ పరి శోధనా కౌన్సిల్ (ఐకార్)జాతీయ వ్యవసాయ పరిశోధనా,మేనేజ్‌మెంట్ (నార్మ్) 49 వ్యవస్థాపక వేడుకల్లో భాగంగా మండలానికి చెందిన విద్యాఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది.ఆదివారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో డైరక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యాఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఉదండరావు ప్రసాద్ అందుకున్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో నిర్వహిస్తున్న గ్రీన్‌బర్డ్ రైతు ఉత్పత్తిదారులు చేపడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ రంగంలోకి తీసుకెళ్లి గ్రీన్‌బర్డ్ రైతులకు ఆర్థికంగా అందజేస్తుండటం పట్ల అవార్డు పొందినట్లు ఆయన తెలిపారు.అవార్డు అందుకోవటం పట్ల మరింత బాధ్యతలు పెరిగాయన్నారు.ఈ మేరకు అవార్డు పొందిన ప్రసాదరావుకు పలువురు అభినందనలు తెలిపారు.



## అప్రమత్తంగా వ్యవహరించాలి

**హిరమండలం, సెప్టెంబరు 1 (వార్త):** వర్షాలు కురిసే అవకాశం ఉన్నందు మండల స్థాయి అధికారులు అప్రమత్తత వ్యవహరించాలని తహశీల్దార్ బి.వెంకటరమణ సూచించారు.ఆదివారం పలు శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూములు వర్షాలకు నష్టపోయినట్లయితే డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని, వ్యాధులు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్థంబాలు ఒరిగినా,పడిపోయినా తక్షణమే సంబంధిత శాఖ అధికారులు సమాచారం అందజేయాలని ఆయన సూచించారు.గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండకుండా ఉండేందుకు వైద్యాధికారులు ముందుస్తుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు.మండలంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి తుఫాన్ పట్ల జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.అలాగే గ్రామాల్లో బావులు,రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిలో క్లోరినేషన్ చేయాలన్నారు.గ్రామాల్లో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించాలని,జ్వరాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ముందుస్తు చర్యలు తీసుకున్నట్లయితే తుఫాన్ బారిన నష్టజరకుండా ఉంటుందన్నారు.మండల తహశిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ కార్యాలయం ఏర్పాటు చేయటం జరిగిందని,ఇందుకు బృందాలుగా కంట్రోల్ కార్యాలయంలో ఉంటారని,ఎలాంటి విపత్తు జరిగినా,తక్షణమే సమాచారం అందజేయాలని ఆయన సూచించారు.ఈయనతో పాటు మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.శ్రీరామచంద్రమూర్తి, తదితరులు ఉన్నారు


## నీరు నిల్వ లేకుండా చర్యలు



**హిరమండలం, సెప్టెం బరు1 (వార్త):** అలికాం- బత్తిలి ప్రధాన రహదారిలో ఆర్టీసి బస్‌స్టేషన్‌కు సమీపంలో ఆర్‌అండ్‌బి రహదారి మర మ్మత్తులకు గురికావటంతో కురు స్తున్న వర్షాలకు నీరు నిల్వలు ఉండటంతో వాటిని తొలగించే చర్యలు చేపట్టారు. ఆదివారం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.శ్రీరామ చంద్రమూర్తి నీటి నిల్వలను పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఆయన వెంట జూనియర్ సహాయకులు అనకాపల్లి నర్సింగరావు ఉన్నారు.

## అరుదైన పాము హతం

**సోంపేట,సెప్టెంబరు1(వార్త):** దక్షిణ చైనాలో కనిపించే బ్రాండెడ్ క్రైట్ అనే విషపూరితమైన పాము (హైలీ న్యూరో టాక్సీక్ ) సోంపేట మండలం ఎర్రముక్కాం నేతాజీ విగ్రహం వద్ద ఉన్న చెట్టు పొదల్లో ఆదివారం రాత్రి కనిపించింది. సుమారు ఐదు అడుగుల పొడవు ఉన్న ఈ పామును చూసిన గ్రామస్తులు తొలుత భయాందోళనకు గురయ్యారు. పాము కాటేసుందుకు రావడంతో స్థానికులు కొట్టి చంపారు.



# ఫ్లెక్సీ..రగడ





* పాతపట్నం నియోజకవర్గంలో జనసేన ఫ్లెక్సీల చించివేత * ఎమ్మెల్యే అనుచరుల పనేనంటూ జనసైనికుల ఆగ్రహం
* నిరసన వ్యక్తం చేసిన జనసేన నేతలు
* పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు

**శ్రీకాకుళం, సెప్టెంబరు 1 (వార్త):**జనసేన అధినేత, డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జనసైనికులు పాతపట్నం నియోజకవర్గంలోని పాతపట్నం, కొత్తూరు, హిరమండలం, మెళియాపుట్టి మండలాల్లో శనివారం పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఆదివారం చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ ఫ్లెక్సీలు, కటౌట్లను చించివేయడమే గాకుండా వాటిని పడగొట్టారు. దీంతో జనసేన నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలోనూ లేని విధంగా కేవలం పాతపట్నం నియోజకవర్గంలోనే జనసేనకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను తొలగిస్తున్నారు. ఎమ్మెల్యే అనుచరులే ఇలా చేస్తున్నారని జనసేన శ్రేణులు ధ్వజమెత్తుతున్నారు. పాతపట్నం నియోజకవర్గంలో జనసేనకు మంచి కేడర్ ఉంది. కొరికాన రవికుమార్, భవాని, గేదెల చైతన్య, దుక్క బాలరాజు తదితరులు పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. దీన్ని తట్టుకోలేక కూటమిలోని ఓ పార్టీ నేతలు ఇటువంటి దుశ్చర్యకు పాల్పడుతున్నారన్న బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఫ్లెక్సీల చించివేతపై కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి పోలీస్‌స్టేషన్‌లో జనసేన నాయకులు ఫిర్యాదులు కూడా చేశారు. ఫ్లెక్సీలు చింపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఫ్లెక్సీలు చింపిన వారికి.. గాజులు, కుంకుమ, చీర కానుక



జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు సంబంధించి ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను చూసి కొందరు ఓర్వలేక ఇటువంటి చిల్లర పనులు చేస్తున్నారు. రాజకీయంగా జనసేన ఎదగనివ్వకూడదని, భయభ్రాంతులకు గురిచేసేందుకు ఇటువంటి పనులకు పాల్పడుతున్నారు. ఫ్లెక్సీలు చింపిన వారికి గాజులు, పసుపు, కుంకుమ వంటి కానుకలను పెడుతున్నాం.. తీసుకోండంటూ మండిపడ్డారు.

**– కొరికాన భవాని, జనసేన నాయకులు, పాతపట్నం**

### ఫ్లెక్సీలు చించివేతను ఖండిస్తున్నాం

జనసేన అధినేత పవన్ కళ్యాన్ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేయడాన్ని ఖండిస్తున్నాం. దీని వెనుక ఎవరున్నా సహించేది లేదు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కేడర్‌కు సూచించాం. ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. ఈవిషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళతాం.

**– పిసిని చంద్రమోహన్, పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు**

### ఇది మంచి సంస్కృతిక కాదు

ఫ్లెక్సీలు చించివేతను ఖండిస్తున్నాం. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. నియోజకవర్గంలో కొత్త సంస్కృతికి తెరలేపుతున్నారు. కొందరు పని గట్టుకుని ఇలాంటివి చేపడుతున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం.

**– దుక్క బాలరాజు, జనసేన నేత, మెళియాపుట్టి**

## వరదలు సంభవించే ప్రమాదం ఉంది జాగ్రత్త


**బూర్జ, సెప్టెంబరు1 (వార్త):**తుఫాన్ కారణంగా మన జిల్లాతో పాటు ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వరదలు సంభవించే పరిస్థితి ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ అన్నారు. ఆదివారం ఆయన నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్టను పరిశీలించారు. ఆనకట్ట పరిధిలో రైతులతో కలెక్టర్ మాట్లాడారు. నారాయణపురం ఆనకట్ట వద్ద షట్టర్లు పాడయ్యాయని.. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ ను విన్నవించారు. నీటి ప్రవాహానికి అడ్డంగా గుర్రపుడెక్క అధికంగా పేరుకు పోవడంతో నాగావాలి నది ఎడమకాలువ ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు కలెక్టర్ వద్ద మొరపెట్టు కున్నారు. దీంతో ఆయన స్పందించి గుర్రపు డెక్కన్ తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ ఏఈ రాంబాబుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జామి ఈశ్వరమ్మ, డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, నారాయణపురం ఆనకట్ట ఏఈ రాంబాబు, రెవిన్యూ సిబ్బంది స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శభాష్.. పోలీస్!

* నదిలో మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చిన ఎస్సై శ్రీనివాసరావు * అంత్యక్రియలు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ రామారావు
* మానవత్వం చాటుకున్న పోలీసులు



**ఇచ్ఛాపురం,సెప్టెంబరు 1 (వార్త):** ఖాకీ పేరు వినగానే ప్రతి ఒక్కరికి ఏదో రకమైన భావన ఉంటుంది. ఖాకీ అంటేనే కర్కశత్వమే కాదు.. మానవత్వం అని ఇచ్ఛాపురం పోలీసులు చాటిచెప్పారు. వివరాల్లోకి వెళితే.. నాలుగు రోజుల క్రితం ఇచ్ఛాపురం బహుదానది వంతెన పైనుండి అందరూ చూస్తుండగానే సైకిల్ తో పాటు ఓ వ్యక్తి జారిపడిపోయాడు. స్థానికులు ఎంత గాలించిన ఆచూకీ దొరకలేదు. పోలీసులకు రెవిన్యూ అధికారులకు ఎటువంటి సమాచారం లేదు. ఎవరు తప్పిపోయినట్లు, కనిపించకపోయినట్లు ఫిర్యాదు కూడా అందలేదు. ఎట్టకేలకు శనివారం రాత్రి ఈదుపురం బహుదానది వద్ద ఓ మృతదేహాన్ని కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. జోరున వర్షం కురుస్తుండడంతో ఎవరు నదిలో దిగేందుకు సాహసించలేదు. రూరల్ ఎస్సై ఈమంది శ్రీనివాసరావు స్వయంగా నదిలోకి దిగి ఆ మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ గుర్తుపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు బెల్లుపడ కాలనీకి చెందిన సువారి నరసింహారాజు అలియాస్ పింటూ గా గుర్తించారు. సుమారు 45 సంవత్సరాలు వయసు ఉన్న ఇతను అవివాహితుడు. ఆమదాలవలస మండలం కొర్లకోట నుండి 50 ఏళ్ళ క్రితం ఇచ్ఛాపురం వలస వచ్చారు. తండ్రి సత్యనారాయణ అప్పట్లో బస్ డ్రైవర్‌గా పని చేసేవారు. అతనికి ఐదుగురు అన్నదమ్ములు కాగా పెద్దన్న ఉమామహేశ్వరరావు చనిపోయారు. మరో అన్నయ్య రవి, శ్రీనివాస్ ఉన్నారు. నాలుగో అన్నయ్య బాలాజీ వద్ద గొల్ల వీధిలో నరసింహారాజు నివాసం ఉండేవాడు. బాలాజీ కూడా ఐదేళ్ల క్రితం క్యాన్సర్ బారిన పడి మృతి చెందాడు. అప్పటినుండి మతి స్థిమితం లేకుండా మద్యానికి బానిసై బయట తిరుగుతూ ఉండేవాడు. సోషల్ మీడియా ద్వారా ఫోటోను గుర్తించిన బాలాజీ భార్య స్వాతి వివరాలు చెప్పడంతో పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని అప్పగించారు. దహన సంస్కారాలకు ఎవరు ముందుకు రాకపోవడంతో టౌన్ హెడ్ కానిస్టేబుల్ తెలకల రామారావు అంత్యక్రియలు నిర్వహించారు. తెలకల రామారావు సామాజిక సేవలో ముందుంటారు. ఆయన గతంలో ఎన్నో అనాథ శవాలకు దహన సంస్కారాలు నిర్వహించారు. ఇచ్ఛాపురం బదిలీపై వచ్చిన తర్వాత కూడా రామారావుకు ఇప్పటివరకు ఇచ్ఛాపురంలోనే సుమారు నాలుగు అనాథ శవాలకు దహన సంస్కారాలతో పాటు కర్మకాండలు శుద్ధి కూడా చేయడం గమనార్హం. దీంతో ఆయనే ముందుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం మరో అన్నయ్య శ్రీనివాసరావు అక్కడికి చేరుకున్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413